క్లుప్తంగా

జీవన సౌలభ్య సర్వేలో పాల్గొనండి



వరంగల్ అర్బన్: కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న జీవన సౌలభ్య (సిటిజన్ పర్సెప్షన్) సర్వేలో పాల్గొనాలని థర్డ్ జెండర్స్ బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. వరంగల్ బట్టలబజారు, అండర్ రైల్వే గేట్, శివనగర్, కరీమాబాద్ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బల్దియా శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, జవాన్లు జీవన్, రాధిక, రవి, ట్రాన్స్‌జెండర్ రాష్ట్ర అధ్యక్షురాలు లైలా, ప్రతినిధులు అశ్విని, నక్షత్ర, అమ్ములు, పూర్ణిమ, అనుష పాల్గొన్నారు.

మినీ ఫాగర్ ఏర్పాటు



కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్‌లో అత్యాధునిక దోమల నివారణ పరికరం టార్పిడో మినీ ఫాగర్‌ను ఏర్పాటు చేసినట్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ కమిటీ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ బుధవారం తెలిపారు. అలాగే, రైల్వే రూ.18,500 వ్యయంతో మైక్ సెట్ కూడా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి శిక్షణ తరగతులు

న్యూశాయంపేట: ప్రజానాట్య మండలి జిల్లా స్థాయి శిక్షణ తరగతులు 5, 6, 7 తేదీల్లో మడికొండలో జరగనున్నాయని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి తెలిపారు. ఈమేరకు బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మద్దెల ఎల్లేశ్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కొట్టపాక రవి, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజనర్సు, సభ్యులు శంకర్ మాధురి, రాసమళ్ల దీన, కోరపల్లి జ్యోతి, మమత, రెంటాల శ్యామ్, సంపత్, రచన వెంకట్ పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లతో ముప్పు

న్యూశాయంపేట: లేబర్ కోడ్‌లతో కార్మిక వర్గానికి ముప్పు వాటిల్లుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట భిక్షపతి ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జక్కు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభాకర్, తిరుపతి, వెంకన్న, శంకర్, రమేష్, రాజేందర్, శివకుమార్, రాంగోపాల్‌చారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



ఖిలా వరంగల్: ఒలింపియాడ్ పరీక్షల్లో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వరంగల్ శంభునిపేటలోని రెనాల్డ్ (శ్రీచైతన్య) విద్యార్థులకు పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా ఏజెడ్ ఏసీ రంజిత్ మాట్లాడుతూ మొదటి పరీక్షలోనే 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణులుగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవిద్య, మహేష్, రామ్, వెంకటేష్, రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేషనల్ టాలెంట్ సెర్చ్‌కు ఎంపిక



వరంగల్: నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ మొదటిస్థాయి పరీక్షకు శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 95మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బండారి కిరణ్ తెలిపారు. ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐఎన్‌టీఎస్) మొదటి స్థాయి పరీక్షలోని 6 విభాగాల్లో కాశిబుగ్గలోని ఎల్‌బీనగర్‌కు చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని వివరించారు. ఈమేరకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ బండారి కిరణ్, జోనల్ డీన్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ రంజిత్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ జనార్దన్, జోనల్ కోఆర్డినేటర్ మహేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

డీన్ విజయబాబుకు సన్మానం

కేయూ క్యాంపస్: కేయూ సోషల్ సైన్స్ డీన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కె.విజయబాబును వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ సభ్యులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ వ్యవస్థాపకుడు సిరాజుద్దీన్, అధ్యక్షుడు ప్రొఫెసర్ సురేష్‌లాల్, బాధ్యులు శ్రీనివాస్, సుధాకర్‌రావు, రాజమోహన్, మంజుల, వీరేందర్ పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీ భర్తీకి నోటిఫికేషన్

గీసుకొండ: వరంగల్ జిల్లాలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) 38 పోస్టులను కాంట్రాక్టు పద్ధతిపై భర్తీ చేయడానికి కలెక్టర్ గోపి బుధవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ తెలిపారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

దేశాయిపేట: వరంగల్ కొత్తవాడ ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతుల కోసం ఎంపీ లాడ్స్ నుంచి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ నాయకుడు ఆడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ అంధుల పాలిట లూయిస్ బ్రెయిలీ మహాత్ముడని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ నలివేల కల్యాణి మాట్లాడుతూ అంధులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి, సత్యనారాయణ, నలివెల శివకుమార్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలోని జెడ్పీలో..

హన్మకొండ: అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జయంతిని హనుమకొండలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశం మందిరంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పరకాల సీడీపీఓ భాగ్యలక్ష్మి, భీమదేవరపల్లి సీడీపీఓ స్వరూప ముఖ్యఅతిథులుగా పాల్గొని లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధుల కోసం ప్రత్యేక లిపి రూపొందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనుభావుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిల్లల సంరక్షణాధికారి సంతోష్, డి.వి.కౌన్సిలర్ పావని, జూనియర్ అసిస్టెంట్ రేవంత్ బాబు, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు అనితారెడ్డి, సఖి కౌన్సిలర్ ప్రియాంక, అంధ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కుంట రాజు, సారంగపాణి, ఎల్.రవీందర్, జి.శ్రీను, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



దేశాయిపేట: అంధులతో చెస్ ఆడుతున్న ఎంపీ



హనుమకొండలోని జెడ్పీలో..

అంధుల పాఠశాలలో..

దేశాయిపేట: కొత్తవాడ ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో జరిగిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి పాల్గొని పిల్లలకు ఆత్మీయ స్పర్శను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధులకు చూపులేకపోయినా మనో నేత్రాలతో చూడగలరని, అత్యంత ప్రతిభ కలిగి ఉంటారని అన్నారు. ఈక్రమంలో వారికి తామున్నామన్న భరోసా, ధైర్యం అందించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

మామునూరు: రోడ్డు ప్రమాదాల నివారణే తమ లక్ష్యమని మామునూరు ఏసీపీ నరేష్‌కుమార్ అన్నారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఖిలా వరంగల్ మండలం మామునూరు ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై ఆర్టీఏ జంక్షన్ నుంచి ఐనవోలు క్రాస్ రోడ్డు వరకు వేగ నియంత్రణకు తాత్కాలిక డివైడర్లు, కోన్స్‌లను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఏసీపీ మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే లైసెన్స్ రద్దుకు రవాణాశాఖకు సిపార్సు చేయాలని పోలీసులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితుల ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు, ప్రజలు ముందుండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు కృష్ణవేణి, రాజేష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ, ఇన్‌స్పెక్టర్

సహకార శాఖ బలోపేతానికి కృషి



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి, తదితరులు

హన్మకొండ అర్బన్: రాష్ట్రంలో సహకార శాఖ బలోపేతానికి కృషి చేస్తామని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని, త్వరలోనే ఉద్యోగుల పదోన్నతులు కూడా చేపడుతామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని గృహకల్ప భవనంలో తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీసీజీఓఏ) నూతన సంవత్సరం –2023 క్యాలెండర్, డైరీని మంత్రి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీసీజీఓఏ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, కార్యదర్శి శ్రీనివాసమూర్తి, సహ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, నాగ నారాయణ, టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయాదవ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు గండూరి వెంకట్ పాల్గొన్నారు.

సృజనాత్మకత పెంపునకు టీఎల్ఎం మేళా



హసన్‌పర్తి: మేళాను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ



మడికొండలోని పాఠశాలలో..

హసన్‌పర్తి: నైపుణ్యం, సృజనాత్మకత పెంపొందించడానికి టీఎల్ఎం మేళ ఎంతో దోహదపడుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు రేసుకుంట్ల సునీత అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం కృత్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంఈఓ రాంకిషన్‌రాజు, ప్రధానోపాధ్యాయులు పద్మ, రమాదేవి, విజయలక్ష్మి, రంగనాథ్, వెంకన్న, శోభారాణి, కుమార్ పాల్గొన్నారు.

మడికొండ పాఠశాలలో..

మడికొండ: మడికొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల నుంచి తెలుగు -50, ఇంగ్లిషు -48, గణితం -40 ప్రదర్శనను ప్రదర్శించారు. మడికొండ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సంధ్యారాణి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మల్లారెడ్డి, మండల నోడల్ అధికారి మనోజ్‌కుమార్, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ రజిత, స్థానికులు పెండ్లి కృష్ణమూర్తి, మండలంలోని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, రాంప్రసాద్, రేణుక, ప్రవీణ్ పాల్గొన్నారు.

కేయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్లను హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కాలేజియెట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్, కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సురభి వాణిదేవి, టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్, కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు డాక్టర్ నర్సింహారావు, పెండ్లి అశోక్‌బాబు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్..

విద్యారణ్యపురి: హనుమకొండలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్లను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆవిష్కరించారు.

టీయూటీఎఫ్ డైరీ, క్యాలెండర్..

టీయూటీఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ డైరీ, క్యాలెండర్‌ను డీఈఓ కార్యాలయంలో డీఈఓ ఎం డి.అబ్దుల్‌హై బుధవారం ఆవిష్కరించారు.

టీటీయూ క్యాలెండర్..

హన్మకొండ అర్బన్: తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ) హనుమకొండ శాఖ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌హై కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఆవిష్కరించారు.

యాదవ సంఘం క్యాలెండర్..

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి రాధాకృష్ణుల దేవాలయం ఆవరణలో యాదవ యువసేన సేవా సంఘం ఆధ్వర్యంలో పరపతి సంఘం క్యాలెండర్‌ను సంఘం సభ్యులు, తదితరులు బుధవారం ఆవిష్కరించారు.

రాజ్యాధికారమే 'ఎమ్మెస్పీ' ధ్యేయం

కాజీపేట అర్బన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రాజ్యాధికారమే ఎమ్మెస్పీ (మహాజన సోషలిస్ట్ పార్టీ) ధ్యేయమని ఎమ్మెస్పీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్‌మాదిగ తెలిపారు. న్యూశాయంపేట చౌరస్తాలో ఎమ్మెస్పీ ఆవిర్భావ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.

కాశిబుగ్గ: మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాశిబుగ్గలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను పార్టీ కోఆర్డినేటర్లు బిర్రు మహేందర్, ఈర్ల కుమార్ ఆవిష్కరించి మాట్లాడారు.

కాజీపేట: మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాజీపేట చౌరస్తాలో కార్యకర్తలు బుధవారం జరుపుకున్నారు. జిల్లా అధికార ప్రతినిధి బండారి సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

హసన్‌పర్తి: బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని ఎమ్మెస్పీ మండల కోఆర్డినేటర్ రాజారపు భిక్షపతి పిలుపునిచ్చారు. ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవాన్ని హసన్‌పర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం నిర్వహించారు.



కాజీపేట అర్బన్: కేక్ కట్ చేస్తున్న మంద కుమార్

సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

హన్మకొండ అర్బన్: పిల్లల పార్కులో చేపట్టిన సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని హార్టికల్చర్ అధికారిని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశించారు. వాక్ అండ్ టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాలసముద్రంలోని పిల్లల పార్కును ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహణ లోపంతో పాడైపోతున్న యంత్రాలను సరిచేసి నిర్వహణ బాధ్యతను చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, కల్పలత సూపర్ బజార్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పార్కులో చీఫ్ విప్, తదితరులు

నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

హసన్‌పర్తి: అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా డిమాండ్ చేశారు. ఈమేరకు హసన్‌పర్తి తహసీల్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చర్లలోని సర్వే నంబర్ 619లో 400 మంది పేదలు గుడిసెలు వేసుకున్నారని, వారందరికి పట్టాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రహీంకు వినతిపత్రం అందజేశారు. మండల కార్యదర్శి గోల్కొండ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మారపల్లి మల్లేష్, కళ్యాణ్‌రాజా, రాజేందర్, సాంబయ్య, రవి, ఉమ, స్వరూప, భాగ్య, జ్యోతి, భిక్షపతి, స్వర్ణలత పాల్గొన్నారు.

పేరిణి నృత్య కళాకారులకు సన్మానం



నృత్యకారులను సన్మానిస్తున్న నిర్వాహకులు

వరంగల్: వరంగల్ కొత్తవాడలోని నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీలోని పేరిణి నాట్య విభాగంలో అంతర్జాతీయ యూత్ అవార్డు 'నృత్య కౌముది' అవార్డులను సాధించిన తొడసం గురుదేవ్, పల్నాటి శ్రీజను బుధవారం సన్మానించారు. అభినయ నృత్య భారతి 27వ వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ 25న ఆంధ్రప్రదేశ్ ఏలూరులోని వైఎంహెచ్ఏ హాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ నృత్యోత్సవంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పేరిణి నృత్యం విభాగంలో నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీకి చెందిన ఇద్దరు యువ నర్తకులు పాల్గొని అవార్డులు కైవసం చేసుకున్నారని అకాడమీ ప్రధాన కార్యదర్శి నాట్యాచార్య గజ్జెల రంజిత్ కుమార్ తెలిపారు. పేరిణి తాండవం విభాగం నుంచి తొడసం గురుదేవ్, పేరిణి లాస్యం విభాగం నుంచి పల్నాటి శ్రీజ అవార్డులు సాధించారని తెలిపారు. ఈమేరకు వారిని ప్రభుత్వ విద్యారణ్య సంగీత నృత్య కళాశాల పేరిణి అధ్యాపకురాలు చాతరాజు నవ్యజ, అకాడమీ సభ్యులు వడ్నాల ప్రశాంత్, తోడెంగ సంతోష్, అంజలి, బండారి వైష్ణవి, తేజస్విని, విద్యార్థులు అభినందించారు.

సంక్షిప్తంగా

లైబ్రరీలతో విజ్ఞానం పెంపు

కేయూ క్యాంపస్: విద్యార్థులు లైబ్రరీలను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ పి.కృష్ణమాచారి సూచించారు. సోషల్ మీడియా కంటే లైబ్రరీలలోని పుస్తకాలతో మేలు జరుగుతుందని, పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని అన్నారు. కళాశాలలో విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి, డాక్టర్ కటకం ఫణీంద్ర, డాక్టర్ ప్రగతి పాల్గొన్నారు. కాగా, కృష్ణమాచారిని సన్మానించారు.

యాదవనగర్‌లో బీజేపీ నాయకుల పర్యటన

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని 4వ డివిజన్ పరిధిలోని యాదవనగర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, నాయకులు బుధవారం పర్యటించారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, సదానందం, భరత్, శ్రీనివాస్, భరత్, రంజిత్, వినోద్, పవన్, శ్యాం, రాజు పాల్గొన్నారు.

8న టీయూడబ్ల్యూజే –143 చలో హైదరాబాద్

వరంగల్ అర్బన్: హైదరాబాద్ పఠాన్ చెరువులో ఈనెల 8న నిర్వహించనున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే –143) రాష్ట్ర ద్వితీయ మహా సభను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్.లెనిన్ కోరారు. ఈమేరకు వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లను యూనియన్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాజ్ నారాయణ, రాష్ట్ర నాయకుడు ఎన్ఎస్.రావు, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, నాయకపు సుభాష్, మెండు రవిందర్, ఉమేందర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పొగాకుల అశోక్, తూర్పు జర్నలిస్ట్ పరపతి సంఘం అధ్యక్షుడు నరేందర్ పాల్గొన్నారు.

వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలి

మామునూరు: వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలని కార్పొరేటర్ గద్దె బాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత సూచించారు. రాజిడి వెంకట్రాం నరసింహారెడ్డి – వెంకటమ్మ జ్ఞాపకార్థం ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, వివేక్ (యూఎస్ఏ), డాక్టర్ తుమ్మ ప్రభాకర్‌రెడ్డి (కేఎంసీ పీడీ), మంజులారెడ్డి, ఓరుగల్లు హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకుడు మచ్చిక రాజు ఆధ్వర్యంలో శరత్‌మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు.

ఉపాధి కోసం యువత ఉద్యమించాలి

హసన్‌పర్తి: ఉపాధి కల్పించే వరకు నిరుద్యోగ యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ ముఖ్యకార్యకర్తల సమావేశం ఎర్రగట్టుగుట్ట సమీపంలో బుధవారం జరిగింది. సమావేశంలో లోకిని రమేష్, మౌనిక, కరుణ, శివ, సురేష్, రమ, హరికృష్ణ, సంతోష్, చందు, రాజు పాల్గొన్నారు.

ఫిట్స్‌తో రైతు మృతి

హసన్‌పర్తి: నాటుకు నీరు కట్టడానికి వెళ్లి ఓరైతు ఫిట్స్‌తో మృతి చెందిన సంఘటన హసన్‌పర్తి మండలం అన్నాసాగరంలో బుధవారం జరిగింది. అన్నాసాగరానికి చెందిన బి.కనకయ్య(55)కు స్థానికంగా రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈక్రమంలో వరికి నీరు కట్టడానికి వెళ్లి ఫిట్స్‌తో పొలంలోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. కాగా, మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

వివాహిత అదృశ్యం

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటకు చెందిన వివాహిత అదృశ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం శంభునిపేటకు చెందిన మరుపట్ల రాజు, అంకిత (22) దంపతులకు వివాహమై నాలుగేళ్లు అవుతోంది. నాగమయ్య కమాన్ సమీపంలో ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. పిల్లలు కావడం లేదని భర్తతో భార్య గొడవ పడుతోంది. ఈక్రమంలో ఆమె కనబడడం లేదని పోలీసులకు రాజు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

కాజీపేటలో యువతి..

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి ప్రాంతానికి చెందిన ఎండి.తస్లీమా (24) అనే యువతి కనిపించడం లేదని తల్లి అప్సర బుధవారం రాత్రి ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. యువతి ఆచూకీ తెలిసిన వారు 87126 85122, 87126 85008 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురికి జైలు

వరంగల్ క్రైం: హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురు వాహనదారులకు జైలుశిక్ష విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. మరో 10 మందికి రూ.18 వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

పరీక్ష నిర్వహణపై విచారణ చేపట్టాలి

కాళోజీ సెంటర్: అధికారుల నిర్లక్ష్యం వల్ల గత నెల 18న నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షలో అనేక అవకతవకలు జరిగాయని, దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్య తీసుకోవాలని డీటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌రావు కె.యాకయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు.

సావిత్రిబాయిపూలే జీవితం ఆదర్శం

కేయూ క్యాంపస్: సావిత్రిబాయిపూలే జీవితం ఆదర్శమని కాకతీయ యూనివర్సిటీ హెల్త్ సెంటర్ ఇన్‌చార్జ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. క్యాంపస్‌లోని అంబేడ్కర్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణవేణి మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధికి సావిత్రీబాయి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, కేయూ అంబేడ్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్, కల్లెపెల్లి ప్రశాంత్, మధు, అనన్య, దీక్షిత, శ్రావిక, ప్రియాంక, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. అలాగే, సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని యూనివర్సిటీ క్యాంపస్‌లోని మ్యాథమెటిక్స్ విభాగం సెమినార్ హాల్‌లో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై డాక్యుమెంటరీ ప్రదర్శించారు.



నివాళులర్పిస్తున్న కృష్ణవేణి, సమ్మయ్య తదితరులు

ఫోన్ ట్యాప్ చేసిన వారిని అరెస్ట్ చేయాలి



నయీంనగర్: మాట్లాడుతున్న మంద శ్యామ్

నయీంనగర్: బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఫోన్ ట్యాప్ చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆగడాలను ప్రశ్నించినందుకు ఫోన్ ట్యాప్ చేస్తారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, బస్కె నాగరాజు, చాతళ్ల వేణుగోపాల్, జన్ను భరత్, అనిల్, ఓంకార్ యాదవ్, ప్రవీణ్, శీలం అనిల్, సాయిలు, ముఖేష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

హన్మకొండ అర్బన్: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఫోన్ హ్యాకింగ్‌కు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు బుధవారం వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ ఫోన్‌ను తెలంగాణ ప్రభుత్వం హ్యాక్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ బొల్లంపెల్లి సారయ్య, జోనల్ మహిళా కన్వీనర్ పద్మ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శనిగరపు రాజు, ఒంటేరు చక్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిషోర్, నాయకులు ధనరాజ్, మామిడి నాగరాజు పాల్గొన్నారు.

షాట్‌పుట్ క్రీడాకారుడికి సన్మానం



ముదాసర్‌ను అభినందిస్తున్న కార్పొరేటర్

హన్మకొండ చౌరస్తా: షాట్‌పుట్‌లో బంగారు పతకం సాధించిన ముదాసర్ హుస్సేన్‌ను 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు నగదు పురస్కారంతో బుధవారం సన్మానించారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన ఇండో – నేపాల్ రూరల్ గేమ్స్‌లో షాట్‌పుట్‌లో 10.25 మీటర్లు విసిరి గోల్డ్ మెడల్‌ను ముదాసర్ అందుకున్నారు. శంభునిపేటలోని అభియాస్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ముదాసర్‌ను రాయపురలోని ఆయన నివాసంలో సన్మానించారు. కాంగ్రెస్ 10వ డివిజన్ అధ్యక్షుడు కుమార్‌యాదవ్, స్థానికులు సాజిద్‌ఖాన్, అజార్, సతీష్, అశోక్, జగదీష్, మహేందర్, రాకేష్, శివ, గంగ తదితరులు పాల్గొన్నారు.